కర్నూలు | నంద్యాల
వార్త
20 ఆగస్టు 2025 బుధవారం పేజీలు 4

# రోడ్డు ప్రమాదాలు.. నివారించండి

**: నేషనల్ హైవే నిర్వహణ పనులను పూర్తి చేయాలి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, ఆగస్టు 19, ప్రభాతవార్త :** రహదారుల్లో ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్లమ్మ దేవాలయం దగ్గర జరుగుతున్న అప్రోచ్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటు కు సంబంధించిన ప్రతిపాదనలను జనరల్ బాడీ సమావేశంలో ఆమోదం తీసుకుని ప్రభుత్వానికి పంపాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. అలాగే ఉల్చాల, గాయత్రి ఎస్టేట్ జంక్షన్ అభివృద్ధి పనులలో పురోగతి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. కర్నూలు నగరం లో పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళే మెయిన్ రోడ్ లలో గుంతలు పూడ్చే విధంగా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల, బళ్ళారి చౌరస్తా, బిర్లా కాంపౌండ్, కలెక్టరేట్ సర్కిల్ ప్రాంతాల్లో తోపుడు బండ్లు, ఆటోల వల్ల ట్రాఫిక్ ఎక్కువగా ఉంటోందని, రద్దీని నియంత్రించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఆలూరు నుండి కోడుమూరు రోడ్డు లో పెద్ద గుంతలు ఉన్నాయని, వాటిని పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా ఇన్స్టాల్ చేసిన సీసీ కెమెరాలలో కొన్ని కెమెరాలకు నిర్వహణ లేదని, నిర్వహణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ట్రాఫిక్ రూల్స్ కి సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించే విధంగా ముఖ్యమైన కూడలిలో వీడియో రూపంలో ప్రదర్శించేందుకు వాహనాన్ని అందచేయాలని ఎస్పీ కలెక్టర్ ను కోరారు.. సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, పంచాయతీరాజ్ ఎస్ఈ మద్దన్న, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డిటిసి శాంత కుమారి, ఎన్ హెచ్ పిడి అశోక్ కుమార్, నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## కూలుతున్న తెలుగుగంగ ప్రధాన కాలువ గోడ

**: ప్రమాదకరంగా తెలుగుగంగ ప్రధాన కాలువ**



**రుద్రవరం, ఆగస్టు 19, ప్రభాతవార్త :** భారీవర్షాలు కురియడంతో వెలుగుడు బాలెన్సింగ్ రిజర్వాయరు నుంచి నీరు భారీగా తెలుగుగంగ ప్రధాన కాలువలో ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రమాదకరంగా మారింది. రుద్రవరం మండలంలో 16 ఉంచి 24వరకు ఉపకాలువలు ఉన్నాయి. వీటన్నింటికి ప్రధాన కాలువ నుంచి నీరు వదులుతున్నప్పటికి ప్రధాన కాలువలో సుమారు 5వేల కూసెక్కుల సామర్థ్యంతో నీరు ప్రవహిస్తూ ఉండటంతో రుద్రవరం నల్లమల అటవీసమీపంలో ప్రవహిస్తున్నతెలుగుగంగ ప్రధాన కాలువ 21వ బ్లాక్ చానల్దగ్గర గోడ కూలిపోతుండటంతో ప్రమాదకరంగా మారింది. ఆ ప్రాంతంలో ఎక్కడ కాలువ తెగుతుందోనని రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తెలుగుగంగ ప్రధాన కాలువ నిర్మాణ పనులు నాసిరకంగా చేయడం వల్లేగోడలు కూలుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలుగుగంగ అధికారులు స్పందించి వెంటనే ప్రధాన కాలువ గోడలు కూలకుండ చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# పురుగులు..చావడం లేదు.. రైతు కష్టాలు.. మారడంలేదు..!

- మార్కెట్లో విచ్చలవిడిగా కల్తీ మందులు
- ఎమ్మిగనూరులో విషంలేని మందుల అమ్మకాలు
- ఎమ్మిగనూరులో కల్తీ మందులు వెలుగులోకి.
- మార్కెట్ ను ముంచెత్తుతున్న కల్తీ, నకిలీ పురుగు మందులు
- చూసి చూడనట్లు అధికారులు
- నకిలీ పురుగు మందుల విక్రయాలపై రైతు ఫిర్యాదు



" పంటలను ఆశించిన పురుగుల నిర్మూలనకు పురుగు మందులు రైతులు కొడతారు. ఈ మందు ల పిచికారీతో వివిధ రకాల పురుగులు చచ్చి పోతాయి. అయితే ఎమ్మిగనూరు పట్టణంలో పలు దుకాణాల్లో విక్రయిస్తున్న పురుగు మందులు కనీస ప్రభావం కూడా చూపడంలేదు. ఈ మందులను పిచికారీ చేసినా పంటలకు ఆశించిన పురుగులు చావడంలేదు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎమ్మిగనూరు లో విచ్చలవిడిగా కల్తీ పురుగు మందుల అమ్మకాలు జరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖ కంపెనీలను పోలిన మందులను తయారు చేసి ఆ ప్యాకెట్లపై చిరునామా కూడా లేకుండా మార్కెటింగ్ చేస్తున్నట్లు సమాచారం. అయినా అధికారులు తమకు సంబంధం లేదన్న ట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఎప్పటికప్పుడు దుకా ణాల్లో తనిఖీలు చేసి కల్తీ, నకిలీ పురుగు మందులను గుర్తించి వ్యాపారులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు (మామూలు) గా తీసుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. తనిఖీలను అధికారులు విస్మరిస్తుండటంతో మార్కెట్లో కల్తీ, నకిలీ పురుగుమందులు ముంచెత్తుతున్నాయని ఓ రైతు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో.. ఆ దుకాణం పై డివిజన్ స్థాయి అధికారులు దాడులు చేసిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది."

**ఎమ్మిగనూరు ఆగస్టు 19, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు పట్టణంలో దాదాపు రెండు వందలకు పైగా పురుగు, ఎరువుల దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. అయితే ఈ దుకాణాలు వ్యవసాయ అధికారుల నిబంధనల ప్రకారం ఏర్పాటు చేశారా..? లేక ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేశారా..?అనే అనుమానాలు వ్యక్తమోతున్నాయి. పురుగు మందుల డీలర్ల, పురుగు మందుల యాజమాన్యం కుమ్మకై కల్తీ పురుగు మందులు విక్రయాలు జోరుగా సాగు తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై నష్టపోయిన రైతులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తే నాణ్యత గల పురుగు మందులను అధికారులు ముందు ప్రవేశపెట్టి కల్తీ పురుగు మందులను దాచి ఉంచి అధికారులను మాయ చేస్తున్నట్లు సమాచారం. ఈ కల్తీ పురుగు మందులను దుకాణాల్లో ఉంచుకోకుండా ప్రత్యేక దుకాణాలను తీసుకొని అందులో దాచిపెడుతున్నట్లు సమాచారం.

• వివరాలు 2లో



## ఇరువురు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు19,ప్రభాతవార్త** విధులపై అలసత్వం, బాధ్యతలాల్లో నిర్లక్ష్యం వెరసి ఉంటే చర్యలు తప్పవన్న సంకేతం శ్రీశైలక్షేత్రంలో ఇరువురు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటుపడింది. ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకొని మంగళవారం నాడుశ్రీస్వామిఅమ్మవార్లను స్వర్ణరథంపైవిశేష పూజల అనంతరం ఊరేగించా రు. అయితే ఈక్రమంలోనే స్వర్ణరథం బయటకు తీసే క్రమంలో శ్రీస్వామివారి బంగారు గోడుగు పైకప్పుకు తగిలి లేచిపోయిన సంఘటన వెలుగు చూసింది. ఈ రథం రాకాపోకలను శ్రద్ధగా పర్యవేక్షించాల్సిన ఓ ఏఈ, టెక్నికల్ అసిస్టేంట్ భాధ్యతగా ఉండాల్సింది పోయి నిర ్లక్ష్యం వహించడంతో గందరగోళం నెలకొంది. బంగారు రథంబయటకు తీసేటప్పుడు సిబ్బందికి సూచనలు చేస్తు చేయాల్సి ఉండక పోవడంతో సంఘటననెలకొంది. జరిగినస ంఘటనపై భాద్యులైనఇ ంజ నీరింగుశాఏఈఈ జి.రాజారావు, టెక్నికల్ అసిస్టేంట్ఐ. శ్రీనివాస్లను సస్పెండ్ చెస్తుశ్రీశైల దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాస రావు ఉత్తర్వులను జారిచేసారు.



## అంబులెన్స్,లారీ.. ఢీ..!

**- అంబులెన్స్ డ్రైవర్ మృతి**



**గోనెగండ్ల, ఆగస్టు, 19, ప్రభాతవార్త** గోనెగండ్ల గ్రామ శివార్లలో మంగళవారం ఉదయం జరిగిన లారీ, అంబులెన్స్ ఢీ కొన్న ప్రమాదంలో డ్రైవర్ ఎమ్మిగనూరు కు చెందిన ఖతాల్ షేక్ ఉస్సేన్ (31) మృతి చెందినట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు ఎమ్మిగనూరు చెందిన ఖతాల్ షేక్ ఉస్సేన్ కు భార్య హసీనా. తల్లిదండ్రులు ఉన్నారు. గత 11 ఏళ్లుగా డ్రైవర్ పనిచేస్తు జీవనం సాగించేవారు. ఎమ్మిగనూరు లోని ప్రవేట్ ఆసుపత్రుల నుంచి రోగులును రోజు కర్నూలు అసుపత్రి కి తరలించే వాడు. అందులో బాగంగా మంగళవారం తెల్లవారు జామున మెడికవర్ ఆసుపత్రి నుంచి రోగిని కర్నూలు ఆసుపత్రికి తీసుకువెళ్లాడు. అక్కడ రోగిని చేర్చి తిరిగి ఎమ్మిగనూరుకు తెల్లవారుజామున భయలు దేరాడు. ఉదయం 7గ ంటల సమయంలో గోనెగండ్ల దగ్గర ఉన్న భారత్ గ్యాస్ గోడౌన్ దగ్గరకు రాగానే ఎదురుగా మహరాష్ట్ర నుంచి ఉల్లి గడ్డల లోడ్తో కర్నూలుకు వెలుతున్న లారీ (ఎంహెచ్ డీక్యూ 9693') ఎదురుగా వస్తున ్న అంబులెన్స్ (ఏపీ 21 టీజెడ్ 6342)ను వేగంగా వచ్చి ఢీకొన ్నది. ఈసంఘటనలో అంబులెన్స్ నుజ్జునుజ్జు అయింది. దీంతో అంబులెన్స్ లో ఉన్న డ్రైవర్ ఖతాల్ షేక్ ఉస్సేన్ కు తీవ్రగాయాలయ్యాయి.. ప్రమాద సంఘటనను తెలుసుకున్న లారీ డ్రైవర్ అక్కడ నుంచి పారిపోయాడు. జరిగిన సంఘటనను చూసిన పరిసర ప్రాంతాల వారు గాయాల పాలైన అంబులెన్స్ డ్రైవర్ను చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్గమద్యంలో ఎమ్మిగనూరుకు వెలుతూ డ్రైవర్ ఖతాల్ షేక్ ఉస్సేన్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని బందువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

**- ఆర్టీసీ బస్సులో ఎగిసిపడిన మంటలు**
**- డ్రైవర్ చాకచక్యంతో తప్పిన ప్రమాదం**



**గోనెగండ్ల, ఆగస్టు, 19, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్ల బస్టాండ్లో ఎస్సీ కాలనీ సమీపంలో మంగళవారం ఉదయం ఆదోని డిపోకు చెందిన సింగిల్ స్టాఫ్ బస్సులో ప్రమాదవశాత్తు బ్యానెట్ నుంచి మంటలు ఎగిసి పడ్డాయి. దీంతో ప్రయాణీకులు భయాందోళనకు గురయ్యారు. దీన్ని గుర్తించిన డ్రైవర్ తిప్పన్న చాకచక్యంగా బస్సును నిలిపివేసి ప్రమాదం నుంచి తప్పించాడు. బస్సులో మొత్తం 50 మంది ప్రయాణికులు ఉన్నారు. సింగిల్ స్టాఫ్ కావడం కండెక్టర్ లేక పోవడంతో బస్సులో డ్రైవర్ తిప్పన్న మాత్రమే ఉన్నారు. ఉదయం 9.20నిమిషాలకు గోనెగండ్ల గ్రామశివార్లులో కి చేరుకోగానే ప్రమాదవశాత్తు డ్రైవర్ దగ్గర ఉన్న బ్యానెట్ నుంచి మంటలు ఎగిసి పడ్డాయి. ఈ సంఘటన అంతా నిమిషాల్లో జరిగిపోయింది. క్షణంక్షణం మంటలు ఎగిసి పడటం ఎక్కువయ్యాయి. అయితే ప్రయాణికులు బస్సు దిగి కేకలు వేస్తు పరుగులు తీశారు. అక్కడే ఉన్న గోనెగండ్ల ఎస్సీ కాలనీ వాసులు బస్సులో వస్తున్న మంటలను గుర్తించి సంఘటనా స్థలం వద్దకు చేరుకొని మంటలను అర్పేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. బస్సులోని బ్యానెట్ లోని మంటలను అర్పివేశారు. ఈ సంఘటనలో ఎవ్వరి కి ఎలాంటి ప్రమాదం జరగక పోవడంతో అందరు ఊరిపి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలం చేరుకొని పరస్థితిని సమీక్షించారు.

# రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి.. : మంత్రి టి.జి భరత్

**: ప్రాజెక్టులన్నీ గ్రౌండింగ్ అయ్యేవిధంగా అధికారులు పనిచేయాలి..**
**: పారిశ్రామిక పార్కుల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి..**
**: ఏపీఐఐసీ కార్యాలయంలో జెడ్.యం, జీ.యంలతో రివ్యూ మీటింగ్ మంత్రి టి.జి భరత్**



**కర్నూలు హాస్పిటల్ ఆగస్టు 19 ప్రభాతవార్త :** ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఎంతో ఆసక్తి చూపుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో జెడ్.యంలు, జీ.యంలతో మంత్రి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ కమిషనర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత ఎస్.ఐ.పి.బి సమావేశాల్లో ఆమోదించిన పెట్టుబడులకు చెందిన ప్రాజెక్టులపై చర్చించారు. జిల్లాల వారీగా ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిపై చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పరిశ్రమలు పెట్టేందుకు అనుమతులు ఇచ్చే విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండ కూడదన్నారు. ప్రతి కంపెనీ ప్రతినిధులతో నిరంతరం మాట్లాడి గ్రౌండ్ అయ్యేవిధంగా పనిచేయాలన్నారు. ఇందుకు తమ తరపున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి జిల్లాలో తప్పనిసరిగా డి.ఐ.పి.సి సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఏమైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే ల్యాండ్ కేటాయించి ఇంకా మొదలుపెట్టని ప్రాజెక్టులపై ఒకటికి రెండు సార్లు మాట్లాడాలన్నారు. అప్పటికీ ప్రాజెక్టు విషయంలో కదలిక లేకపోతే ల్యాండ్ క్యాన్సిల్ చేయాలని చెప్పారు. పరిశ్రమల కోసం తీసుకున్న భూముల్లో ఇతర కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. ఏపీఐఐసీ భూములకు సంబంధించి పూర్తి వివరాలు అందజేయాలని ఆదేశించారు. న్యాయ వివాదాలు తలెత్తితే తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.

## చెంచుల అబివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి: మంత్రి సంద్యారాణి



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు19,ప్రభాతవార్త** ఆదిమజాతి చెంచు గిరిజనుల అబివృద్ధిపై సంభందింతశాఖ అదికారులందరు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఏపి సాంఘిక సంక్షేమ మరియు స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి స్పష్టం చేసారు. మంగళవారంనాడు శ్రీశైలంకు చేరుకున్న మంత్రికి అతిధిగృహం వద్ద నంద్యాల జిల్లి కలెక్టర్ రాజకుమారి గనియా, నందికోట్కూరు ఏమ్మెల్యే గిత్తా జయసూర్య, గిరిజన సంక్షేమశాఖ డైరక్టర్ సదా బార్గవి, శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు, ఐటిడిఏ శ్రీశైలం పిఓ శివ ప్రసాద్లు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. తదుపరి శ్రీశైలదేవస్థానం పరిపాలన భవన సమావేశ మందిరంలో ఐటిడిఏకు సంబందించిన అయా జిల్లాల అదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా జిల్లాల పరిదిలోని చెంచుల స్థితిగతులు, విద్యా, వైద్యం, త్రాగునీరు, వసతి, కరెంటు, రోడ్లు, అంగన్వాడిల నిర్వహణ, చెంచు విధ్యార్దుల విధ్యా, వారికి కావాలి ్సన మౌలిక సదుపాయాల కల్పన, తదితర వంటివాటిపై క్షేత్రస్థాయిలో అధికారుల నుండి అడిగితెలుసుకున్నారు. అదే విధంగా అయా గూడేల్లో నివసించే చెంచులకు ప్రభుత్వం నుండి అయా పథకాల ద్వారా లబ్ది చేకూరే విధానంపై అన్ని విధాలుగా పనిచేయాలని అన్నారు. సమావేశ అనంతరం మంత్రి అయా గూడేల నుండి వచ్చిన సమస్యలకు సంబందించిన వినతిపత్రాలను స్వీకరించారు. తదుపరి మంత్రి సంద్యారాణి విలేఖర్లతో మాట్ల ాడుతూ గత ఐదు సంవత ్సరాలుగా ఐటిడిఏలు పూర్తిగా నిర్విర్యామం అయ్యాయని, ట్రైబల్ హస్టల్స్ కాని, జనావాసం ఉన్న ప్రాంతాల్లోకాని ఎక్కడ కాని అబివృద్ధి సంక్షేమం జరగకుండా రాష్ట్రం అంతా అతలా కుతలం కావడం జరిగిందని వ్యాక్యనించారు. నారాచంద్రబాబునాయుడు నాల్గోవసారి ముఖ్యమంత్రి అయ్యాక ఐటిడిఏలను పూర్తిస్థాయిలో అబివృద్ధి పరచాలనే ద్యేయంతో పనిచేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఐటిడిఏకు ట్రైబల్ బజార్ అని గిరిజనుల ఉత్పత్తుల మార్కెట్కు కోటి రూపాయలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. దాని ద్వారా కొందరు చెంచులకు ఉపాది కలుగుతుందని తెలిపారు. ఇటువంటివి ఏడు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. అదే విధంగా ఆత్మకూరులో 1500 మంది మహిళ సంఘ గ్రూపులు ఎవరైతే ఉన్నారో వారికి నన్నారె జ్యూస్ తయారి ప్రాసేస్ యూనిట్ కుటిర పరిశ్రమను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. శ్రీశైలంలో నివసించే చెంచులకు ఉపాది కొరకు దుఖాణాలు నిర్వహించుకునేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు. శ్రీశైలంలోని గిరిజనులను కాపాడుకోవాలని వారికి ఐటిడిఏ ద్వారా ఉపాది కల్పించాలని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో 100 మంది చెంచు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ ఇవ్వగలుగుతున్నామంటే ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. గిరిజనుల అబివృద్ధి, సంక్షేమానికి ఈ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్ట చేసారు.

## ఇవేమి డ్యూటీలు సారూ..

**12గంటలైనా తెరుచుకొని తలుపులు**




**ప్యాపిలి ఆగస్టు 19ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడానికి సచివాలయ వ్యవస్థను పాలకులు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారు. సచివాలయ సిబ్బంది మాత్రం సమయపాలన పాటించడం లేదు. దీనితో ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు పడుతున్నాయని ప్రజలు చెపుతున్నారు. గ్రామ స్థాయిలో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించాల్సిన సచివాలయ ఉద్యోగులు మధ్యాహ్నం 12 గంటలైనా రాకపోవడం శోచనీయం. మండలంలో పలు గ్రామాల్లో సమయపాలన పాటించని సచివాలయాలపై ప్రభాతవార్త కథనం. మండలంలోని మునిమడుగు గ్రామంలోని సచివాలయానికి వేసిన తాళానికి మధ్యాహ్నం 12 గంటలైనా మోక్షం రాలేదని ప్రజలు చమత్కరిస్తున్నారు. సచివాలయంలో సిబ్బంది ఉన్నారో లేదో తెలియదు...మూలన ఉందని సచివాలయం సిబ్బంది రోజు వెళ్తారా లేదో తెలియదు... అడిగే నాథులే లేరు.. ఇలా ఈ గ్రామమే కాదు కొన్ని గ్రామాల్లో కూడా ఇలాగే జరుగుతుంది.. అధికారులు అడిగే నాథులే లేరు... వారిపై చర్యలు కూడా తీసుకోవడం లేదు... ఆడింది ఆట పాడింది పాటగా వ్యవహరిస్తున్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది రాక పోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.. ఉదయం 10 గంటల 38 నిమిషాలైనా సచివాలయాల తలుపులు తెరుచుకోలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవల కోసం వచ్చిన ప్రజలు అధికారుల రాక కోసం వేచి చూస్తూ ఎప్పుడూ వస్తారా అని పడిగాపులు కాశారు. మండలంలోని పలు సచివాలయాలలో కొంతమంది సచివాలయ ఉద్యోగులు పని వేళల్లో రావడం లేదని, ఉద్యోగులే సమయపాలన పాటించక పోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక పోవడం వల్ల సచివాలయ సిబ్బంది ఇష్టమొచ్చిన రీతిలో రావడం, పోవడం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిన ఉన్నతాధికారులు సచివాలయ వైపు కన్నెత్తి చూడక పోవడంతో సచివాలయ సిబ్బంది ఆడిందే ఆట..పాడింది పాటగా అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మండలంలోని సచివాలయాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకుని ప్రభుత్వ లక్ష్యాలను కాపాడాలని ప్రజలు కోరారు...

## రైతు సేవా కేంద్రాలను పరిశీలించిన సంయుక్త కలెక్టర్ నవ్య



**కర్నూలు ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు సంయుక్త కలెక్టం డాక్టర్ బి. నవ్య, ఈ రోజు కల్లూరు మండలంలోని మార్కాపురం, గోకులపాడు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలను మరియు కర్నూలు మండలంలోని గార్గేపురం రైతు సేవా కేంద్రం , గార్గేపురం వ్యవసాయ సహకార సంఘాలను పరిశీలించారు. ఈ సందర్శనలో సంయుక్త కలెక్టర్ ఎరువుల నిల్వలు మరియు రైతులకు అందజేస్తున్న సేవలను పరిశీలించారు: మార్కాపురం రైతు సేవా కేంద్రంలో 45 మెట్రిక్ టన్నుల యూరియా అందగా, 41 మెట్రిక్ టన్నులు 231 మంది రైతులకు విక్రయించ బడినట్టు పరిశీలించారు. గోకులపాడు రైతు సేవా కేంద్రంలో 35 మెట్రిక్ టన్నుల యూరియా అందగా, 34 మెట్రిక్ టన్నులు 217 మంది రైతులకు పంపిణీ చేసినట్టు నిర్ధారించారు. అలాగే ఈపంట యాప్ ద్వారా కంది పంట బుకింగ్ కూడా పరిశీలించారు. గార్గేపురం రైతు సేవా కేంద్రం లో 37.8 మెట్రిక్ టన్నుల యూరియా అందగా, 25.6 మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేసినట్టు గుర్తించారు. గార్గేపురం వ్యవసాయ సహకార సంఘం ద్వారా 92.7 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు విక్రయించబడింది. అదనంగా పి ఎ సి స్ ద్వారా 40 కేసుల నానో యూరియా విక్రయించబడింది. ప్రధాన సూచనలు. ప్రతి రైతుకు గరిష్టంగా సంచులు యూరియా మాత్రమే విక్రయించాలి. రై తు లు నానో యూరియాతో ఫోలియర్ స్ప్రే చేయడంకు ప్రాధాన్యం ఇవ్వాలి, ఎరువుల వినియోగం, నానో ఎరువుల ప్రయోజనాలు, నేల సారవంతం కాపాడుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎ డి ఎ సాలూ రెడ్డి , కల్లూరు వ్యవసాయ అధికారివిష్ణు వర్ధన్ రెడ్డి, కర్నూలు యం ఎ ఓరూఫస్ రోనాల్డ్ కూడా పాల్గొన్నారు.

# ఆలయాలను పరిరక్షించుకోవాలి - ఆర్‌జేసీ

**మహానంది, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ఆలయాలను పరిరక్షించుకోవాలని రాయలసీమ మల్టీజోన్-2తో రీజినల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా మహానంది పుణ్యక్షేత్ర పరిధిలోని తిరుమల తిరుపతి కళ్యాణమండపంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి రాయలసీమ మల్టీజోన్-2 పరిధిలోని గ్రూప్ ఆలయాల ఏవోలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆలయాలు పాడుబడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మాన్యం భూములు అన్యాక్రాంతం కాకుండా ఎప్పటికప్పుడు పసిగడుతూ ఉండాలన్నారు. కొందరు ఈవోల పనితీరు బాగలేదని వచ్చే సమావేశానికి సరైన సమాచారంతో నివేదిక సిద్దం చేసుకోని తీసుకురావాలన్నారు. పనితీరుమార్చుకోకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకు ముందు మహానంది పుణ్యక్షేత్రంలో కలియతిరిగారు. ఎక్కడే గానీ భక్తులకు అవాంతరాలు లేకుండా చూసుకోవాని ఈవో శ్రీనివాసరెడ్డికి తెలిపారు. భక్తులు వెళ్లె క్యూలైన్లను ప్రసాదాల కౌంటర్ తదితర వాటిని పరిశీలించారు. లడ్డు, పులిహోర బాగున్నాయని ఇలాగే కొనసాగించాలని తెలిపారు. అనంతరం శ్రీకామేశ్వరీ సహిత మహానందీశ్వరస్వామి వార్లను దర్శించుకున్నారు. ఆయన వెంట డిసి



గురుప్రసాద్, మోహన్, ఏఈవో మధు, ఆలయ పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రాక్టికల్‌గా సిపిఆర్ మానికిన్లపై శిక్షణ

**కర్నూలు విద్య, ఆగస్టు 19, ప్రభాతవార్త :**



విద్యార్థులకు ప్రాక్టికల్‌గా సిపిఆర్ మానికిన్లపై శిక్షణ ఇచ్చారు. తద్వారా సిద్దాంతాన్ని మాత్రమే కాదు అచరణలో ఎలా చేయాలో కూడ నేర్చుకున్నారు. మంగళవారం ఇందిరాగాంధీ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్‌లో మైపర్ కళాశాల మరియు మెడిమార్ట్ గ్లోబల్ జట్టుతో కలిసి నిర్వహించిన సిపిఆర్‌పై వైద్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హృదయ అపత్ సమయంలో వెంటనే ఎలా స్పందించడం ఎంత ముఖ్యమో యువతకు తెలియజేయడం మరియు వారిని ప్రాథమిక ఆరోగ్యరక్షణకు అవసరమైన నైపుణ్యాలతో శిక్షణ ఇవ్వడం లక్ష్యంగా ఇందిరాగాంధీ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్‌లో కార్డియోపల్మనరి రీససిటేషన్ (సిపిఆర్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాలు వ్యక్తిగత స్థాయిలో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో అత్యవసర పరిస్థితుల్లో సరైన నిర్ణయం తీసుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉంటాయో తెలిజేస్తాయి. మైపర్ కాలేజ్ మరియు మెడిమ్యాక్ట్ గ్లోబల్ సంయుక్తంగా నిర్వహించిన ఈసెషన్ జ్ఞానం ప్రాణాలు కాపాడే తొలి అడుగు అనే సత్యాన్ని గుర్తించేలా సాగింది.

## పుట్లూరులో మారెమ్మతల్లి తిరునాల ఉత్సవాలు

**క్రిష్ణగిరి, ఆగస్టు 19, ప్రభాతవార్త :**

మండల పరిదిలోని పుట్లూరు గ్రామంలో మారెమ్మతల్లి ఉత్సవాలు ఈనెల 31 నుంచి వచ్చే నెల 4వ తారీఖున వరకు అత్యంత వైభవంగా జరుగునని గ్రామపెద్దలు, ఉత్సవ కమీటీ సభ్యులు తెలిపారు. 31వ తేదిన ముఖద్వార పూజలు, 1వ తేదిన అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు, 2వ తేదిన అమ్మవారికి బహారణం, బోనాలతో నైవేద్యం సమర్పణ, అమ్మవారిక ప్రత్యేక పూజకార్యక్రమాలు నిర్వహింప బడునన్నారు. 3వ తేదిన ఉత్సవ కమీటీ గ్రామపెద్దలు సమక్షంలో బండ లాగుడు ఎద్దుల పందెం పోటీలు నిర్వహింపబ దునన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాలు జరుపబడునన్నారు. ఉత్సవ దినాల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుపబడు ను. 31వతేదిన పౌరాణిక నాటక ప్రదర్శనలు, 1వతేదిన భజనపోటీ కార్యక్రమాలు జరుగును3వతేదిన పాలపండ్ల ఎద్దుల పోటీలు జరుగును. 25, 20, 15, 12, 10వేల రూపాయల బహుమతులు గెలుపొందిన వాటికి అందజేస్తారన్నారు. 4వ తారీఖున న్యూ కేటగేరి ఎద్దు ల పందెం పోటీలు నిర్వహింపబడునన్నారు. 40, 30, 20, 15వేల రూపాయలు బహుమతులు అందజేస్తారన్నారు. ఉత్సహావంతులైన రైతులు రాష్ట్రస్థాయిలో ఈ పోటీల్లో పాల్గొన వచ్చునన్నారు. పాల్గొనే వారు ఉత్సవ కమీటీ వార్లకు 9704603581, 9848605779, 6302827187 నెంబర్లకు పోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చునన్నారు.

## చరిత్రకు సాక్ష్యాలు ఫోటోలే..!

: ఐ అండ్ పీఆర్ డీడీ జయమ్మ : ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు : ప్రెస్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక..

**కర్నూలు, ఆగస్టు 19, ప్రభాతవార్త :**



చరిత్రకు సాక్ష్యం ఫోటో అని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్(డీడీ) జయమ్మ అన్నారు. ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవం సందర్భంగా ప్రెస్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్టీయూ భవన్ నందు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఫోటో గ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి డీడీ పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడారు. కెమెరా కనుకున్న తర్వాత చరిత్రలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గతంలోని ప్రజల పరిస్థితులు, ఇబ్బందులు, రాజరిక పాలన అన్ని ఎలా ఉండేది.. నాడు తీసిన ఫోటోల ద్వారా నేటి సమాజానికి తెలుస్తుందన్నారు. అనంతరం సీనియర్ ఫోటో జర్నలిస్టులను ఫోటో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శులు శివ రాజ్ కుమార్, అవినాష్, ఫోటో జర్నలిస్టులు రఫీ, అంజి, మోహన్ బాబు, శివయ్య శెట్టి, బీవీ రెడ్డి, చంద్ర వంశీ, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

**ఏపీపీజేఏ నూతన జిల్లా కమిటి ఎన్నిక:** ఏపీయూడబ్ల్యూజే కు అనుబంధంగా ఆంధ్ర ప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు నాయకల్లు సుధాకర్, ఉపాధ్యక్షులు గా ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గా మోహన్ బాబు, సహాయ కార్యదర్శి గా శివయ్య శెట్టి, కోశాధికారి ఎస్ఎన్డీ రఫీ, సభ్యులుగా బీవీ రెడ్డి, ఎండీ రఫీ, చంద్ర వంశీ, శేష గిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పొలం రస్తా వివాదంలో రైతుపై నలుగురు దాడి..

– పరామర్శించిన బిజెపి నాయకులు గురురాజు దేశాయ్

**నందవరం, ఆగస్టు 19, ప్రభాతవార్త:**



గురుజాల గ్రామంలో పొలం రస్తా వివాదంలో హనుమంతు అనే రైతుపై అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు దాడిచేశారు. మంగళవారం ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో నందవరం మండల బిజెపి నాయకులు గురుహాయ్ పరామర్శించి జరిగిన సంఘటపై వివరాలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కొన్ని రోజుల నుండి కురువ హనుమంతు విశ్వహిందూ పరిషత్‌లో కార్యకర్తగా సేవలు అందిస్తున్నారు. కొన్నిసంవత్సరాలు హనుమంతు తన పొలం పక్కన ఎద్దుల బండ్లు వెళ్లడానికి వీలుగా రస్తాను ఏర్పాటుచేసున్నారు. అదేగ్రామానికి చెందిన నలుగురు ఒకే కుటుంబ వ్యక్తులు రస్తాను తొలగించాలని వేధించారు. ఈవిషయంలో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. హనుమంతు వారి మాటలు వినకపోవడంతో పొలం పనులు చేస్తున్న ఆయనపై విచక్షణారహితంగా దాడిచేసి హనుమంతును గాయపరచగా చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. హనుమంతుపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు బిఎల్ నారాయణ, ఎమ్మిగనూరు టౌన్ బిజెపి అధ్యక్షులు జట్టప్ప మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, బిజెపి నాయకులు, భాస్కర్, శిల్పి, మహిళా బిజెపి నాయకులు పద్మావతి, బిజెపి మైనార్టీ నాయకుడు బైలుప్పల సుభాన్, తలమూరి నాగరాజు, చాకలి హనుమన్న, చాకలి వీరేశ, చాకలి ఉరుకుంద, వినల్లా, గని పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్

**తుగ్గలి, ఆగస్టు 19, ప్రభాతవార్త :**



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పత్తికొండ రూరల్ సి.ఐ.పులిశేఖర్, జొన్నగిరి ఎస్సై మల్లికార్జున జొన్నగిరి స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యలలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాలతో మద్యం సేవించి వాహానాలు నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నమని, వాహానాదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని పట్టుబడితే కేసులు కఠినంగా ఉంటాయని ప్రజలకు అవగాహన కల్పించారు.

## టైలర్‌షాపులో అగ్నిప్రమాదం

: రూ.5లక్షల ఆస్తినష్టం

**ఆలూరు రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :**



ఆలూరు పట్టణ మెయిన్‌బజారులోని తేజ టైలర్ షాపులో సోమవారం రాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ షాట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. ప్రమాదంలో షాపులోని కుట్టుమిషన్, సామాగ్రి, బట్టలు పూర్తిగా కాలిపోవడంతో రూ.5లక్షల నష్టం వాటిల్లినట్లు యజమాని తేజ తెలిపారు. గత 25సంవవత్సరాలుగా ఇదే వృత్తిని కొనసాగిస్తున్నట్లు బాధితుడు తెలిపారు. గతంలోను అగ్నిప్రమాదంలో భారీగా నష్టపోయాయని, ప్రస్తుతం అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయాయని వాపోయారు. ప్రభుత్వం స్పందిచి ఆర్థికసాయం అందించాలని తేజ కోరారు. సంఘటనాస్థలాన్ని ఆర్ఐ బసవన్నగౌడ్ మంగళవారం పరిశీలించి ప్రభుత్వానికి నివేదిస్తానని తెలిపారు. ఆలూరు ఎంఎల్‌ఏ సోదరుడు వెంకటేష్ అగ్నిప్రమాదం జరిగిన దుకాణాన్ని పరిశీలించారు. బాధితులు కుట్టుమిషన్ అసోసియేషన్ తరపున ఆయనకు ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ విషయాన్ని ఎంఎల్‌ఏ దృష్టికి తీసుకువెళ్లి న్యాయంచేస్తామని తెలిపారు. ఆయన వెంట ఆలూరు మండల కన్వీనర్ మల్లికార్జున, మాజీ ఎంపిటిసి భాస్కర్, రాంగోపాల్, అరికెర వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ వీరేష్, గుర్రం హరి, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై రాస్తారోకో..!

**మిడుతూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:**



మండలంలోని రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రం మిడుతూరు బస్టాండులో రాస్తారోకో నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతు బ్లాక్ మార్కెట్‌కు వెళ్ళకుండా నియంత్రించాలని, అధిక ధరల అమ్మకాలను పట్టించుకోని మండల ఏవోపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో మండలంలో రైతులు మొక్కజొన్న, పత్తి, కంది, మిరప, ఉల్లి, పొగాకు వంటి పంటలను విస్తారంగా సాగు చేస్తున్నారని కానీ గత 20రోజులుగా రైతు సేవా కేంద్రాలలో కాని, సహకార సొసైటిలో కానీ ఒక్క బస్తా యూరియా కూడా రైతులకు అందడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్, జేడిఏ తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. మేకల చంద్రశేఖర్, కిసాన్ మహాసభ జిల్లా నాయకులు దేవనూరు నాగరాజు, సోమసేననాయుడు, సోమన్న, శ్రీనువాసులు, నరసింహులు, మహిళా సంఘం నాయకురాలు ఎస్.బీబీ, ఎస్.ముర్తుజావలి పాల్గొన్నారు.

## 40 శాతం వైకల్యం ఉందని పెన్షన్ తొలగింపు

: ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన బాధితుడు

**చాగలమర్రి, ఆగస్టు 19, ప్రభాతవార్త :**



చాగలమర్రి గ్రామపంచాయతీ గులాంబాష అనే దివ్యాంగులు సదరం రీ వెరిఫికేషన్ నందు వైకల్యశాతం 40కంటె తక్కువగా ఉందని పెన్షన్ రద్దు చేయడంతో మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్ తెలిపిన వివరాలమేరకు పెన్షన్‌రద్దు నోటీసు ఇవ్వడంతో ఆయన ఆందోళన చెందిన ఫెస్టిసైడ్ విత్ ఆల్కాహాల్‌తో ఆత్మహత్యాప్రయత్నం చేశారన్నారు. వారి బంధువులు సమీప మండల కేంద్రమైన చాగలమర్రిలోని కేరళ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారన్నారు. డాక్టరును సంప్రదించగా ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని తెలిపారన్నారు. ఈ అంశాన్ని మీడియాసమావేశంలో వివరించానన్నారు. 40శాతం తక్కువ వైకల్యం ఉందని నోటీసు ఇచ్చారని, ఇందులో ఎవరి తప్పులేదని ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ స్పష్టం చేశారు.

## సబ్ రిజిష్టర్ కార్యాలయంలో తప్పుల తకడలుగా ఈసీలు

**పత్తికొండ, ఆగస్టు 19, ప్రభాతవార్త :**




పట్టణంలోని సబ్ రిజిష్టర్ కార్యాలయంలో ప్రజలు ఈసీల కోసం దరకాస్తులు చేసుకుంటే అన్ని తప్పుల తడకలుగా వస్తున్నాయని ఆంధోళన చెందుతున్నారు. గత వారంలో ఈసీలు అప్లై చేసుకోవడానికి వస్తే భూ హాక్కు దారులపై తప్పులు తప్పులుగా ఇవ్వడంతో భూమి హాక్కుల దారుల పేర్లు లేకుండా వేరే ఇతర వ్యక్తుల పేర్లు వస్తున్నాయని దీంతో భూమి హాక్కు దారులు గంధరగోళమయ్యే పరిస్థితులు ఏర్పడిందన్నారు. సబ్ రిజిష్టర్ కార్యాలయంలలో ఒకరు చేయాల్సిన పనిని మరోకరు చేస్తున్నారని, కార్యాలయంఒ ప్రైవేట్ వ్యక్తులదే హవ్వా నడుస్తుందన్నారు. ఉదయం పూటనే వాల్యువేషన్ వేస్తారే తప్ప మధ్యామ్నా సమయంలో వేయరని, కార్యాలయంలో ఎవరు చేయాల్సిన పని వారు చేయక పోవడంతో గంధరగోళం ఏర్పడు తున్నదని ప్రజలు వాపోతు న్నారు. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు పత్తికొండ సబ్ రిజిష్టార్ కార్యాలయంలో జరగుతున్న తప్పుల తడకలు, ప్రైవేట్ వ్యక్తుల జోక్యాన్ని తొలగించాలని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## నానో యూరియాతో వ్యవసాయం సులభతరం

**వెలుగోడు, ఆగస్టు 19, ప్రభాతవార్త :**

రైతులు నానో యూరియాను వాడి తమ వ్యవసాయాన్ని సులభతరం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి స్వాతి తెలిపారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతు తక్కువ ధరలతో నానో యూరియా, నానో డిఏపిని వాడడం వలన పెట్టుబడుల ఖర్చు తగ్గుతుందని, నానో యూరియా ఎకరాకు 500 గ్రాములు బాటిల్ సరిపోతుందని, 80శాతం నత్రజని పంటకు అందుతుందని, దీని ప్రభావం పంటపై 8 నుండి 10 రోజులు ఉంటుందని, దీనిని పంటపై నేరుగా పిచికారి చేయడం వలన పంట యొక్క అన్ని భాగాలకు ఇది సులభంగా చేరుతుందని ఏవో తెలిపారు. సాధారణ ఎరువులు వాడడం వలన ఖర్చులు పెరిగి పోతాయని, అందరికి అందుబాటులో ఉండదే నానో యూరియా వలన రైతులు ఆర్ధికంగా కూడా బాగుంటుందని ఆమె తెలిపారు.

## తంగరడోన పాఠశాలను పరిశీలించిన ఎంపిడివో

**ఆస్పరి, ఆగస్టు 19, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భార వర్షాలకు జడ్పీహెచ్ పాఠశాల కాంపౌండ్ మెట్లు పడిపోవడంతో మంగళవారం ఎంపిడివో గీతావాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పాఠశాలలో పడిపోయిన కాంపౌండ్ మెట్ల ఎస్టిమేషన్ వేసి నివేదిక ఇవ్వాలని జేఈ తాయన్నను ఆదేశించారు నివేదిక రాగానే జిల్లా ఉన్నతాధికారుల పంపించి వారి ఆదేశాల మేరకు తక్షణమే నిర్మాణపు పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. వర్షకాలం కావడంతో గ్రామంలో పరిశుభ్రత పాటించాలని, దోమలు వృద్ది చెందకుండా డ్రైనేజీలలో చెత్తనెఉ తొలగించి బ్లీచింగ్ ఫౌడర్ చల్లాలని పంచాయితీ కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డిని ఆదేశించారు.

## యువత మారక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి..!

**కోవెలకుంట్ల, ఆగస్టు 19, ప్రభాతవార్త :**



మారక ద్రవ్యాల వల్ల యువత పూర్తిగా చెడు మార్గంలో పయనిస్తున్నారని వాటికి యువత దూరంగా ఉండాలని సిఐగౌతమి కోరారు మంగళవారం సాయంత్రము స్థాధని వెలుగు కార్యాలయంలో ఎపియం చంద్రశేఖరు అధ్యక్షతన మహిళలకు శక్తి యాప్‌పై అవగాహణ సిఐ గౌతమి కల్పించారు. ఈసంధ్బరముగా అమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో దూసుకు పోతున్న తరుణంలో శక్తి యాప్‌ను ఉపయెగించుకుంటే మీకు రక్షణ కవచముగా ఉంటుదని చెప్పారు. ఈకార్యక్రములో యస్ఐ మల్లికార్జునరెడ్డి యస్ఐ నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణపై విద్యార్థులకు అవగాహన

**నందికొట్కూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మడలి ప్రాజెక్ట్ డడైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఎయిడ్స్ నియంత్రణ, విచారణ విభాగం ఆధ్వర్యంలో స్థానిక గాంధీమెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.అన్వర్‌హుస్సేన్ మాట్లాడుతు హెచ్ఐవి అంటే ఏమిటి, ఎలా వ్యాపిస్తుంది, వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. హెచ్ఐవి సోకిన వారి పట్ల వివక్షత చూపరాదని, హెచ్ఐవి అంటూ వ్యాధి కాదని, అజాగ్రత్తల వలన వస్తుందన్నారు. అలాగే డ్రగ్స్ మరియు నైతిక విలువలు మీద అవగాహాన కల్పించారు. హ్యాండ్స్ స్వచ్ఛంధ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ వి.నరసింహుడు, ప్రధానోపాధ్యాయురాలు పి.సుజాతమ్మ, ఓఆర్‌ధభ్యూఎస్ సరోజమ్మ, మేరీ, పద్మావతి పాల్గొన్నారు.

## బెస్త కార్పొరేషన్ చైర్మెన్ పదవి నుండి శ్రీధర్‌ను తొలగించాలి

– నిజమైన బెస్తలకే ఛైర్మెన్ పదవి ఇవ్వాలి – ఆంధ్రప్రదేశ్ బెస్త సంఘం జేఏసీ నాయకులు

**నంద్యాల టెక్కె, 19 ఆగస్టు, ప్రభాతవార్త:**




బెస్త కార్పొరేషన్ ఛైర్మెన్ పదవి నుండి బొమ్మన శ్రీధర్‌ను తొలగించి నిజమైన బెస్తలకే కార్పొరేషన్ ఛైర్మెన్ పదవి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ బెస్త సంఘం జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని ఉదయానంద లాడ్జి సమావేశ భవనంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పైకం రాజశేఖర్, జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోస అప్పలరాజు, రాయలసీమ జిల్లాల బెస్త సంఘం అధ్యక్షులు గగ్గెర వెంకటరమణ, కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, నంద్యాల జిల్లా అధ్యక్షులు సుబ్బయ్యలు మాట్లాడారు. 2024లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ కూటమి గెలుపుకు బెస్త సామాజిక వర్గం ఎంతో తోడ్పాటునందించి గెలుపుకు కృషి చేసిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బెస్తలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. రాయలసీమ జిల్లాల్లో బెస్తలు అధికంగా ఉన్నారని ఇక్కడి బెస్తలకు ఇవ్వకుండా బెస్త కులానికి చెందని బొమ్మన శ్రీధర్‌కు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బెస్త సామాజిక వర్గంలో 14కులాలున్నాయని వారెవరికి పదవులు ఇవ్వకుండా నకిలీ సర్టిఫికెట్ తీసుకొచ్చిన బొమ్మన శ్రీధర్‌కు కార్పొరేషన్ ఛైర్మెన్ పదవి ఎలా ఇస్తారని ధ్వజమెత్తారు. బెస్త కులాల మధ్య చిచ్చుపెట్టడం సమంజసం కాదని తక్షణమే రాయలసీమ జిల్లాలకు చెందిన బెస్త సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో బెస్తలకు న్యాయం జరిగే వరకు బెస్తలను ఏకం చేసి విజయవాడలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈసమావేశంలో బెస్త సంఘం ప్రతినిధులు రమణ, డాక్టర్ శ్రీనివాసులు, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ చంద్రశేఖర్‌ను సన్మానించిన ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి

**మహానంది, ఆగస్టు 19, ప్రభాతవార్త:**



మహానంది పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్‌ను ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గనంగా సన్మానించారు. గత నాలుగు రోజుల క్రితం మహానంది క్షేత్రానికి వచ్చిన భక్తుల కారులో చిన్నారిని వదలివెళ్లడంతో చిన్నారి ఊపిరి అడక కొట్టుమిట్టాడుతున్న విషయం తెలుసుకొని కారు అద్దాలు పగలగొట్టి చిన్నారిని కాపాడిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న హోమంత్రి అనిత అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్ చంద్రశేఖర్‌ను ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది సన్మానించారు. విధి నిర్వహణలో కానిస్టేబుల్ చంద్రశేఖర్ చూపిన చొరవ అభినందనీయమని ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

## వెల్దుర్తి సర్పంచ్ నిధులు దుర్వినియోగం చేశారు

–ఉపసర్పంచ్ శ్వేతనాగేంద్ర

**వెల్దుర్తి, ఆగస్టు19, ప్రభాతవార్త :**



వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అవినీతి పాల్పడి నిధులు దుర్వినియోగం చేశారని ఉపసర్పంచ్ శ్వేతనాగేంద్ర ఆరోపించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలోని సమావేశ భవనంలో మంగళవారం ఆమె పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ సర్పంచ్, కుటుంబసభ్యులు పంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు 13 మంది పాతవాళ్లను గ్రామపంచాయతీలో కార్మికులుగా తీసుకుంటే నేటికి 5 నెలలు కావస్తున్న వారికి జీతాలు పెట్టడం లేదన్నారు. రిజిష్టర్‌లలో ఫోర్జరీ సంతకాలు చేశారన్నారు. వారి కుటుంబసభ్యుల పేర్లపై జీతాలు తీసుకున్నారని ఆరోపించారు. వీటిపై జిల్లాఅధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## గ్రామ అభివృద్ధి తమ లక్ష్యం..!

: సర్పంచ్ చలవాది రంగమ్మ

**హోళగుంద, ఆగస్టు 19, ప్రభాతవార్త :**



గ్రామ అభివృద్ధి తమ లక్ష్యం అని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ లు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు స్థానిక వారపు సంత మార్కెట్లో సచివాలయం తదితర కాలనీలలో బురదమయం తో దుర్వాసన వెదజల్లదంతో ట్రాక్టర్ ల ద్వారా దాదాపుగా 50 ట్రిప్పులతో గ్రావెల్ వేయించడం జరిగిందన్నారు బుధవారం కూడా తదితర కాలనీలో వర్షాపు నీరు ఎక్కువ నిలువ ఉన్న చోట గ్రావెల్ వేస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే కొందరు ఇంట్లో ఉన్న చెత్తను తేరు బజారు వేస్తున్నారని ఎవరు కూడా తేరు బజార్లో వేయకూడదని వారు సూచించారు గ్రామంలోని శానిటేషన్ బ్లీచింగ్ పౌడర్ చెల్లించడం డ్రైనేజీలు క్లీనింగ్ చేపట్టారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. సర్పంచ్ తనయుడు పంపాపతి ఈశ్వరప్ప మోదిన్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి పనులు త్వరలోనే చేపడతాం..

– సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి – 6వ వార్డులో బాధితులను పరామర్శించిన తెదేపా నాయకులు బలరాంగౌడ్‌తో బొమ్మన రమాకాంత్‌రెడ్డి..

**వెల్దుర్తి, ఆగస్టు19, ప్రభాతవార్త :**



వెల్దుర్తి పట్టణంలోని 6 వార్డులో మంగళవారం మండల తెదేపా కన్వీనర్ టి.ఇ.బలరాంగౌడ్, తెదేపా యువనాయకులు, సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి పర్యటించారు. ఆ వార్డులోని మహిళ సోమ వారం విద్యుత్ స్తంభం వద్ద విద్యుత్‌షాక్‌కు గురై గాయపడిన విషయం తెలుసుకున్న వారు ఆ కాలనీకి వెళ్లి ఆమెను పరామర్శించారు. శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని మార్చమని విద్యుత్ ఏఇకి బొమ్మన రమాకాంత్‌రెడ్డి ఫోన్ ద్వార తెలిపారు. అదేవిధంగా ఆ వార్డులోని ప్రజల సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యపనులు చేయించాలని గ్రామపంచాయతీ అధికారులకు సూచించారు. తమకు సిసి రోడ్డు, మురికి కాల్వలు ఏర్పాటుచేయించాలని అక్కడి ప్రజలు కోరగా త్వరలోనే గ్రామపంచాయతీ తీర్మానం తీసుకొని పనులు చేయిస్తామన్నారు.

## పెన్షన్ లబ్దిదారులు అందోళన చెందొద్దు..

**మహానంది, ఆగస్టు 19, ప్రభాతవార్త :**



అర్హత కలిగిన వికలాంగుల పెన్షన్లు పోయిన వారు అందోళన చెందవద్దని ఎంపీడిఓ మహబూబ్ దౌలా పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అధార్‌కార్డున్న, పెన్షనను నోటీసు, పాత సదరం సర్టిఫికెట్, కొత్త సదరం సర్టిఫికెట్, అప్లికేషన్ ఫాం తీసుకొని ఎంపీడిఓ కార్యాలయంలో ధరఖాస్తులు సమర్పించాలన్నారు. ధరఖాస్తులు పరిశీలించి అప్‌డేట్ పంపిస్తామన్నారు. ఈవిషయాన్ని లబ్దిదారులు గమనించాలన్నారు.

# మాదకద్రవ్యాలను.. నివారించండి



**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు , అగస్ట్ 19, ప్రభాతవార్త :**
జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సంబంధిత శాఖలు అన్నీ ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుని పూర్తిస్థాయి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. యూనివర్సిటీలు , కాలేజీలలో మత్తు పదార్థాల వినియోగంపై వర్క్ షాపులు, ర్యాలీలు తదితర అవగాహన కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కర్నూలు మెడికల్ కళాశాలలో కూడా విద్యార్థులకు అవగాహన కల్పించి మత్తు పదార్థాల వినియోగం జరుగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డివిజన్ల వారీగా ఈ అంశంపై తీసుకుంటున్న చర్యల గురించి సబ్ కలెక్టర్ ఆదోని, పత్తికొండ, కర్నూలు ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్ ఆదోని మోర్య భరద్వాజ్ మాట్లాడుతూ... ఆదోని ఆర్ట్స్ కాలేజీలో అవగాహన కార్యక్రమాలు జరిపామని, కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఆదోని ఆర్డీవో భరత్ నాయక్ లు మాట్లాడుతూ కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని, ఈ క్రాపింగ్ సమయంలో అంతర పంటలను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎక్సైజ్, రవాణా శాఖలు కూడా ఈ అంశంపై దృష్టి సారించి, తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ... మత్తు పదార్థాల వినియోగం, సాగును పూర్తిగా నియంత్రించే విధంగా అన్ని శాఖల అధికారులు కృషి చేయాలన్నారు..కేసీ కెనాల్, బస్టాండ్ , రైల్వే స్టేషన్ లలో, రాత్రి సమయాల్లో పార్కులు, ఖాళీ ప్రదేశాలు, ఫ్లై ఓవర్ల లాంటి వాటిలో నిఘా ఉంచడం జరుగుతోందన్నారు.. మత్తు పదార్థాలు సేవించే వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, వారిని తిరిగి మత్తుపదార్థాల వైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. రైల్వే, లోకల్ పోలీస్, ఈగల్ టీమ్స్, ఎక్సైజ్ సిబ్బంది టాస్క్ ఫోర్స్ గా ఏర్పడి తనిఖీలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.. ఈగల్ ఎస్పై సుజన్ కుమార్ కేసుల వివరాలను వివరించారు. అనంతరం మత్తు పదార్థాల నిర్మూలనకు సంబంధించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శాంతకుమారి, ఆర్టీసీ ఆర్ ఎం శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, మెడికల్ కాలేజ్, వైద్య శాఖ అధికారులు, క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డిగ్రీ కాలేజ్, జూనియర్ కాలేజ్ ల ప్రిన్సిపల్ లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం జలవిధ్యుత్ కేంద్రాల్లో ముమ్మర విధ్యుత్ ఉత్పత్తి

**: 10 గేట్లతో కొనసాగుతున్న నీటి విడుదల**



శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు19, ప్రభాతవార్త
శ్రీశైలం కుడి,ఎడమ గట్టు రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో జేన్-కో అధికారులు ఉత్పత్తి ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఈక్రమంలోనే కుడిగట్టు కేంద్రంలో 15.188 మిలియన్ యూనిట్లు,ఎడమగట్టు కేంద్రంలో 16.779 మిలియన్ యూనిట్ల విధ్యుత్ ఉత్పత్తిని గావించి జేన్ కో అధికారుల గ్రిడ్‌కు అనుసందానం చేసారు. కాగా ఎగువ పరివాహక ప్రాంతాలో బారి వర్షాలు కురుస్తున్న నేపథ్యాంలో ఎడతేరపి కుండా శ్రీశైలం డ్యాంకు అత్యదిక క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుంది. వచ్చిచేరుతున్న వరద నీటి శ్రీశైలం జలవనరులశాఖ అధికారులు ఎప్పటికప్పుడు అంచన వేస్తు క్రస్ట్‌గేట్ల నుండి నీటిని విడుదల చేసే ప్రక్రియ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యాంలోనే శ్రీశైలం రిజర్వయర్ క్రస్ట్‌గేట్లను 10 రేడియల్ క్రస్ట్‌గేట్లను 14 అడుగుల ఎత్తుమేరకు పెంచి దిగువకు 3,44,750 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాగా శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల స్పిల్ వే నుండి 2,47,380 క్యూసెక్కులనీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 24,383 క్యూసెక్కుల నీరు, సుంకేసుల నుండి 1,25,660 క్యూసెక్కుల నీరు, హంద్రీ నుండి 2,000క్యూసెక్కులు మొత్తం 3,90,135 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్‌కు మంగళవారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 881.90 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 198.3623 టియంసిలుగా నమొదు అయింది.

# తుంగభద్ర నదిని పరిశీలించిన పీఠాధిపతి

**- నదిలో స్నానాలు నిషేధం**



**మంత్రాలయం, ఆగస్టు19, ప్రభాతవార్త :**
మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం వద్ద తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తోంది. గంగమ్మ గుడి, పుష్కర ఘాట్లు నీట మునిగాయి. నదిలో నీటి ప్రవాహం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు భక్తుల పుణ్య స్నానాలు నిలిపివేసి షవర్ల ద్వారా పుణ్య స్నానాలు ఆచరించే విధంగా ఏర్పాట్లు చేశారు. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. సీఐ రామాంజులు, ఎస్ఐ శివాంజల్ ఆధ్వర్యంలో భద్రత కట్టుదిట్టం చేశారు. తుంగభద్ర నదిలో నీటి ప్రవాహాన్ని పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థ స్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు నది వద్దకు వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాల న్నారు. మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.

# హెల్మెట్ భారం కాదు.. భరోసా

**ప్రమాదాల బారినుంచి తప్పించుకోండి- రూరల్ సిఐ**



**జూపాడుబంగ్లా, ఆగస్టు 19, ప్రభాతవార్త**
ఉరుకులు..పరుగుల జీవితంలో వేగానికి ఉన్న ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడంతో భారీ మూల్యం చెల్లించక తప్పడం లేదని, చిన్న పాటి నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ వినియోగంపై ఇన్‌చార్జ్ ఎస్ఐ తిరుపాలు ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీసు స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ కెసి కెనాల్ బ్రిడ్జి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ లేకపోవడంతో చాలామంది అక్కడిక్కడే మ ృతి చెందిన, గాయాలైన సందర్భాలు నిత్యం చూస్తూనే ఉన్నామన్నారు. అవగాహన లేని వాహనదారుల నిర్లక్ష్యం ధోరణి కారణంగా ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. ముందు జా గ్రత్తలు తీసుకుంటే రోడ్డు ప్రమాదాల విషయంలో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉండదన్నారు. పోలీసులు చెబుతున్నప్పటికి గమ్యానికి త్వరగా చేరుకోవాలనే ఆత ృతో హెల్మెట్ వాడకాన్ని విస్మరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఎస్ తిరుపాలు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, హెల్మెట్ లేకుండా వచ్చే ద్విచక్ర వాహనదారులకు మోటర్ యాక్ట్ చట్టం కింద జరిమానా విధించడంతో పాటు వాహనాన్ని సీజ్ చేయడం జరగుతుందని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు. విస్త ృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా స్పందించి హెల్మెట్ వినియోగించాలని వాహనదారులకు ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

# సి.యం.రిలీఫ్ ఫండ్ ఓ వరం లాంటిది



**నందికొట్కూరు, ఆగష్టు 19, ప్రభాతవార్త:**
అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు పడే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరం లాంటిదని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామానికి చెందిన మైల శ్రీరాములుకు మంజూరు అయిన సిఎంఆర్ఎఫ్ రూ.1,97,065ల చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చెక్కును అందజేశారు. లబ్దిదారులు ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, సున్నంపల్లి శ్రీనివాసులు, రామలింగంనాయుడు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుని పల్లకీ మోసిన సిఐ రమేష్‌బాబు

**కొలిమిగుండ్ల, ఆగష్టు 19, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్లమండల పరిధిలోని మీర్జాపురం గ్రామంలో త్రైతసిద్ధాంత హిందూ జ్ఞానవేదిక వారి ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి శ్రీకృష్ణునికి పూజలు నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాల నడుమ మంగళ వారం రోజు ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈకార్య క్రమంలో ముఖ్య అతిథిగా సిఐ రమేష్‌బాబు పాల్గొని శ్రీకృష్ణుని పల్లకీ మోశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈగ్రామోత్సవం గ్రామంలోని పురవీధుల గుండా డప్పువాయిద్యాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో త్రైతసిద్ధాంత హిందూ జ్ఞానవేదిక సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోండి

**నంద్యాల టెక్కె, 19 ఆగస్టు, ప్రభాతవార్త:**
నంద్యాల డివిజన్‌లో అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు ఎల్ఆర్ఎస్ స్కీం కింద దరఖాస్తు చేసుకోవాలని కుడా ఛైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు కోరారు. అక్రమ లేఔట్లపై నంద్యాల కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో సోమవారం కుడా ఛైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన పంచాయతీ కారదర్శులు, డీఎల్‌పీఓలు, ఈఓఆర్‌డీలు, డిప్యూటీ ఎంపీడీఓలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనధికార ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని లేనిపక్షంలో అనధికార




లేఔట్లల్లో నిర్మించిన ప్లాట్లను కూల్చివేయడం జరుగుతుందని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు వారి పరిధిలోని పంచాయతీలలో అనధికారి లేఔట్లను ఎల్ఆర్ఎస్ స్కీమ్ ద్వారా దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, అనధికార లేఔట్ల భవనాల నిర్మాణాలకు అనుమతి ఇవ్వకూడదన్నారు. సమావేశంలో ప్లానింగ్ అధికారులు బిల్డింగ్ రూల్స్, లేఔట్ రూల్స్, ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై ప్లానింగ్ అధికారులు మోహన్‌కుమార్, విజయభాస్కర్, ఎస్.హయత్ మోదీన్‌లు అవగాహన కల్పించారు. ఈసమావేశంలో సపోర్టు ప్లానింగ్ అధికారిణి శశిలత, పట్టణ ప్రణాళిక అధికారులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోయినా.. బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టారా..!

**: భారీ వర్షాలతో ఉప్పొంగి రాకపోకలు బంద్**
**: ప్రాణ పాయంతో బయటపడ్డా యువత**

**ఆత్మకూరు, ఆగష్టు19, ప్రభాతవార్త:**
భారీ వర్షాలకు భవనాశి వాగు ఉప్పొంగి ఆత్మకూరు - కొత్తపల్లి - కురకుంద, కొట్టాలచెరువు, వడ్లరామాపురం గ్రామాలకు చెందిన ప్రజలు ఈ రహాదారి పైనే వాహనాల ద్వారా ప్రయాణం కొనసాగించాల్సి ఉంది. పట్టణ కేంద్రంలో గ్రామీణ ప్రాంత ప్రజలు తమ పనులు ముగ్గించుకోని తిరుగు ప్రయాణంలో అనుకొని రీతిలో భవనాశి వాగు ఉప్పొంగితే యువత ప్రాణాలతో సావాసం చేసిన్నట్లు ఉంది. గత రెండు రోజుల క్రితం ఆత్మకూరు పట్టణ చివారులోని కురుకుంద, ఆత్మకూరు భవనాశి వాగుపై ఉపొ ్ంగి పారుతున ్న వాగులో యువత తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు బయలుదేరారు. వరద ప్రభావానికి కురుకుంద గ్రామానికి చెందిన సీనియర్ పత్రిక సంపాదకులు ఎడిటర్ వనమాల పుల్లయ్య అతని స్నేహితులు ఇద్దరు కలసి వారి పనులు ముగి ంచుకోని తమ ఊరుకు బయలుదేరుతున్న క్రమంలో ఒక్కసారి భవనాశి వాగు వరద అధికం కావడంతో వరదలో ద్విచక్ర వాహానం, సెల్‌పోన్ కొట్టుకపోయి అదృష్టంతో ప్రాణపాయంగా బయటపడ్డారు. ఇదే క్రమంలో మరో నలుగురు యువత నీటిలో కొట్టుకోని పోతుంటే వెంటనే పక్కన ఉన్నవారు ఆ నలుగురుని కాపాడి ప్రాణాలతో బయటకు తీశారు. వర్షాకాలంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక సంఘటన ఈ భవనాశి వాగు దగ్గర జరుగుతునే ఉంది. శాశ్వితంగా భవనాశి వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడితే గ్రామీణ ప్రాంత ప్రజలు తమ పనులు ముగించుకోని గ్రామాలకు చేరుకుంటారు.



కొత్తపల్లి మండలంలో ఇదే పరిస్థితి నెలకొంది. ఆత్మకూరు మండలంలో భవనాశి వాగు దాటాలంటేనే ప్రయాణికులు వాహనదారులు, భయందోళనకు గురవుతున్నారు. అధికారులు, పాలకులు, స్పందించి భవనాశి వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టే విదంగా చొరవ తీసుకోవాలని పలు గ్రామీణ ప్రాంతాల ప్రజలు, యువత, అధికారులను కోరుతున్నారు.

# మా పాఠశాలకు దారి చూపండి సారూ..

**- మహాత్మా గాంధీ నగర్ మున్సిపల్ స్కూల్ విద్యార్థుల మొర**

**ఆదోనిలీగల్, ఆగస్టు19, ప్రభాతవార్త;**
ప్రస్తుత ప్రభుత్వంలో విద్య, వైద్య రంగానికి పెద్ద పీట వేసింది. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్న విషయాన్ని పాలకులకు, ప్రజలకు కూడా అంతా తెలిసిందే. కానీ వైద్య రంగ మేమో కానీ విద్యారంగం మాత్రం రోజురోజుకు కుంటు పడుతుందన్న నమ్మకాన్ని నేటి పాలకులు నిజం చేస్తున్నారు. కనీసం ప్రభుత్వ పాఠశాలలు ఉన్నా కూడా పాఠశాలలకు వెళ్లడానికి దారి ఇంతవరకు లేనే లేదు. విద్యార్థులు ఎటు వెళ్లాలో... ఏ దారిలో వెళితే పాఠశాలకు చేరుకుంటారో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. పట్టణంలోని మహాత్మాగాంధీ నగర్ పురపాలక సంఘం ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులకు రహదారి లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాలు గడిచినా తమ ప్రాంతంలో విద్యారంగానికి ప్రభుత్వం తరపున తగు సౌకర్యం కల్పించడం లేదని వాపోతున్నారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే సరైన రహదారి మార్గాలు లేకపోవడంతో చిత్తడిగా మారిన రహదారిపై అష్టకష్టాలు పడుతూ నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మహాత్మా గాంధీ నగర్ మున్సిపల్ పాఠశాలకు వెళ్లే రహదారి నల్లమట్టి ప్రాంతం కావడంతో చిన్నపాటి వర్షానికే బురదగా మారుతోంది. విద్యార్థులు అడుగు తీసి అడుగు వేయాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు,, ప్రజల చేత ఓట్ల ద్వారా ఎన్నిక కాబడిన పాలకులు స్పందించి రహదారిని బాగు



చేయాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీవాసులు కోరుతున్నారు. లేనిపక్షంలో తాము ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరిస్తున్నారు.

# విచ్చలవిడిగా జరిమానాలు..!

**- సామాన్యుల రక్తం తాగుతున్న అధికారులు**
**- లబోదిబోమంటున్న బాధితులు**
**- ఇది సరైన పద్ధతి కాదంటున్న బాధితులు**

**ఆదోని అర్బన్, ఆగస్టు 19, ప్రభాతవార్త**
దేశంలో ఏ రాష్ట్రంలో ఉచిత పథకాలు అమలు చేస్తున్నారో ఆ రాష్ట్రాలలో ఏదో ఒక విధంగా ప్రజల నుండి డబ్బులు రాబట్టే కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉచిత పథకాలు అంటూ ప్రజలను వాటికి బానిసలుగా చేసి పథకాల అమలు కోసం ప్రజల నుండి ట్యాకు ్ల రూపంలో జరిమానాల రూపంలో డబ్బులు వసూలు చేసి తిరిగి ప్రజలకి పంచడమే నేటి రాజకీయ ప్రణాళిక.

పనిచేస్తే కానీ పూట గడవని సామాన్యమైన ప్రజలు మన దేశం,మన రాష్ట్రంలో చాలామంది ఉన్నారు. రోజువారి కూలి పని చేసుకుని తిరిగి ఇంటికి






వెళుతున్న సమయంలో పోలీస్ అధికారులు వాహనాలు ఆపి రికార్డులు పరిశీలించి హెల్మెట్ లేదని ఇష్టం వచ్చినట్లు జరిమానాలు వేస్తున్నారని బాధితులు లబోదిబోమంటున్నారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 18న సోమవారం సాయంత్రం తను మార్కెట్ నుండి ఇంటికి వెళుతున్న సమయంలో పట్టణంలోని టుటౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో అధికారులు తన వాహనాన్ని ఆపి రికార్డులు చూపించమని అడిగారని అవి చూపించేసరికి నువ్వు హెల్మెట్ ధరించలేదని అందువలన జరిమానా వేశామని చెప్పడం చాలా బాధ కలిగించిందని వాపోయారు. అన్ని రికార్డులు చూపించిన హెల్మెట్ లేదని జరిమానా(ఫైన్) వేశాము వెళ్లిపో అంటూ బెదిరించడం సరికాదన్నారు. పట్టణంలో కొంతమంది పోలీస్ డిపార్ట్‌మెంట్ వారే హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం లేదని, అలాంటప్పుడు సామాన్యులకు జరిమానాలు వేయడం సరైన పద్ధతేనా అని బాధితుడు ప్రవీణ్ ప్రశ్నించారు. అధికారులు రూల్స్ ప్రకారం సరైన రికార్డులు లేకుండా ఉన్న వారికి చలానాలు వేయడం తప్పేమి కాదని అయితే ఈ పద్ధతిని అందరికీ ఒకేలా అమలు చేయాలని ఉన్న వారిని ఒకలా లేని వారిని ఒకలా చూడకూడదని ఉన్నతాధికారులు దయుంచి సామాన్యుల పట్ల కొంచెం జాలి చూపించాలని బాధితులు కోరుతున్నారు.

# ఫుడ్ పాయిజన్ పై సమగ్ర విచారణ జరిపించాలి

**: ఓర్వకల్ మండలంలోని ఎస్సీ వసతి గృహం లో విద్యార్థులకు జరిగిన ఫుడ్ పాయిజన్**
**: ఏఐఎస్ఎఫ్ వార్డెన్, వంట మనుషుల పై చర్యలు తీసుకోవాలి**
**: సాంఘిక సంక్షేమ వసతీ గృహాలకు రెగ్యులర్ వార్డన్లను నియమించి సమస్యలను పరిష్కరించాలి**
**: ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న**



**కర్నూలు ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:**
అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలోన ఓర్వకల్ మండలంలో జరిగిన విద్యార్థుల పాయిజన్ పై సమగ్ర విచారణ జరిపించి హాస్టల్ రెగ్యులర్ వార్డెన్ ని నియమించి వార్డెన్, వంట మనసులపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ శాఖ వసతీ గృహాలకు రెగ్యులర్ వార్డలను నియమించి మౌలిక వసతుల ను కల్పించాలని కర్నూల్ నగరంలోని సాంఘిక సంక్షేమ శాఖ సూపర్డెంట్ మనోహర్ సార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతూ ఓర్వకల్ మండలంలో ఉన్నటువంటి ఎస్సీ బాలుర హాస్టల్లో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని కర్నూల్ నగరానికి చాలా సమీపంలో ఉన్న ప్రాంతమైన అక్కడ ఉన్నటువంటి హాస్టలను అధికారులు పట్టించుకోక పోవడం నిజంగా వాళ్ల పని విధానానికి ఇదొక నిదర్శనం అని ఆ హాస్టలను పట్టించుకునేటువంటి అధికారులు ఎవరూ లేరని అందుకే అక్కడ ఉన్నటువంటి పనిచేసేటువంటి వంట మనుషులు సైతం విద్యార్థులను బేతరించి మేము చేసింది తినాలి లేకపోతే మీ ఇండ్లకి వెళ్లిపోండి అని బెదిరించడం దాన్ని చూసి చూడనట్లు ఉంటున్న ఇన్చార్జి వార్డెన్లది సిగ్గుమాలిన చర్య అని తక్షణమే ఓర్వకల్ మండలంలో విద్యార్థులకు జరిగినటువంటి ఫుడ్ పాయిజన్ మీద సమగ్ర విచారణ జరిపించి వసతి గృహానికి రెగ్యులర్ వార్డెన్ నియమించాలని అదేవిధంగా విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేస్తున్న వంట మనసులను అక్కడ నుంచి తొలగించి కొత్తవారిని నియమించి విద్యార్థులకు రక్షణ కల్పించి వసతి గృహంలో మౌలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.అభి సి.అశోక్, నగర నాయకులు కావ్య, అభిభ, మధు, సుశాంత్, వినోద్, తదితరులు, పాల్గొన్నారు,..

# ప్రమాదకరంగా వగరూరు చెరువు

**- చెరువు ఎక్కి ప్రవహిస్తున్న వరదనీరు**
**- రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ ఆదేశాలు**



**మంత్రాలయం, ఆగస్టు19, ప్రభాతవార్త;**
మండలంలోని వగరూరు గ్రామంలో ఉన్న చెరువు ప్రమాదకరంగా తయారయ్యింది. మండలంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులోకి భారీ స్థాయిలో వరదనీరు వచ్చి చేరింది. ప్రస్తుతం చెరువులో సుమారు 100 క్యూసెక్కుల నీరు నిల్వ ఉన్నట్లు ఇరిగేషనన్ శాఖ అధికారులు గుర్తించారు. ఈ నీరు చెరువు ఎక్కి ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. సమాచారం తెలుసుకున్న ఇరిగేషన్ ఏఈ గొల్ల పరమేష్, తహసీల్దార్ రమాదేవిలు చెరువును పరిశీలించారు. నీరు చెరువు ఎక్కి ప్రవహిస్తుండడంతో ఆయా గ్రామాల రైతులను, ప్రజలను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా చెరువు కింద ఉన్న వి.తిమ్మాపురం, బూదూరు, సూగూరు, చెట్నెహళ్లి గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. ఆయా గ్రామాల వీఆర్వోలు ప్రభాకర్, అల్లాబకాష్, శ్వేత, భీమయ్యలు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలను, రైతులను అప్రమత్తం చేయాలన్నారు. గ్రామాల్లో దండోరా వేయించాలన్నారు. మైకుల ద్వారా ప్రకటించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

# నిండుకుండాల కుందూ వాగులు వంకలు

**: యస్‌పి ఆదేశాలతో అప్రమత్తమైన పోలీసులు**
**: రాత్రివేళ్లలో కూడా వాగుల వద్ద గస్తీ**





**కోవెలకుంట్ల, అగస్టు 19,ప్రభాతవార్త**
బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం అల్పపీడనంగా మారి గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో కుందూ నదితో పాటు పాలేకు కప్పలవాగు, కైపవాగు, చిన్నవాగు, పాలేరులు నిండుకుండా ఉండి ఉధృతంగా ప్రవహిస్తుండటముతో జిల్లా యస్‌పి అదిరాజ్‌సింగ్ అదేశాల మేరకు సర్కిలల్ పోలీసులు అప్రమత్తము అయ్యారు. వర్షాల వల్ల జరిగే ప్రమాదాలనపై ప్రజలను అప్రమత్తము చేయాలని నంద్యాల జిల్లా యస్‌పి అదిరాజ్‌సింగ్‌రాణా పోలీసు అదేశించారు. దీనితో కోవెలకుంట్ల మండలంలోని వల్లంపాడు, చిన్నకొపెర్ల, పెద్దకొపెర్ల లింగాల వద్ద ఉన్న పాలేరు కుందూ నది వద్ద సిఐ హనమంతు నాయక్ అదేశాల మేరకు అయా స్టేషన్‌ల యస్ఐలు అప్రమత్తమై రాత్రి పగలు అనే తేడా లేకుండా గస్తీ తిరుగుతున్నారు. అలాగే కోవెలకుంట్ల మండంలోని గుల్లదుర్తి కోవెలకుంట్ల, బీమునిపాడు, దొర్నిపాడు మండలంలోని క్రిష్టిపాడు, ఉయ్యాలవాడ మండలంలోని రూపనగుడి వద్ద అలాగే పెద్దయమ్మనూరు వద్ద పోలీసలు గస్తీ ఏర్పాటు చేశారు. అలాగే సంజామల మండలంలోని సంజామల, కానాల, ముదిగేడు, ముక్కమల్ల గ్రామాల మధ్య పాలేరు వద్ద పోలీసులు పగలు రాత్రి అనే కాకుండా ప్రజలను అటు వైపు రాకుండా అప్రమత్తం చేస్తున్నారు.

# కాచాపురంలో చోరీ...

**- కేసు నమోదు చేసిన పోలీసులు**

**మంత్రాలయం, ఆగస్టు 19, ప్రభాతవార్త;**



మంత్రాలయం మండలం మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాచా పురం గ్రామంలో చోరీ జరిగింది. ఇందులో దుండగులు విలువైన బంగారు, వెండి నగలను అపహరించారు. వివరాల మేరకు... గ్రామానికి చెందిన కొండాపురం జయశ్రీ అనే మహిళ తమ తల్లికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో చూడడానికి ఈనెల 13వ తేదీన కర్ణాటక రాష్ట్రం సింధనూరు పట్టణానికి వెళ్లింది. మహిళ తిరిగి 18వ తేదీన సోమవారం తన ఇంటికి వచ్చింది. అయితే అప్పటికే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తమ ఇంటి తాళాలు ధ్వంసం చేసి బీరు వాలో ఉన్న 25 గ్రాముల బంగారు నగలు, 150 గ్రాముల వెండి పట్టీలు చోరీ చేసినట్లు గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.1.50 లక్షలుగా ఉంటుందని మహిళ తెలియజేశారు. వెంటనే బాధిత మహిళ మాధవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సీఐ రామాంజులు, క్లూస్ టీం అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మాధవరం పోలీసులు తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవు

**-ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్**

**ఆళ్లగడ్డ, ఆగష్టు 19, ప్రభాతవార్తః** రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రజలు రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్ హెచ్చరించారు. మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగురోడ్ల కూడలిలో స్పెషల్ డ్రైవ్‌నిర్వహించి వాహనాల తనిఖీలు చేశారు. ఈసందర ్బంగా డిఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో ఒకరిద్దరు ప్రాణాలు కోల్పోవడమే కాదని వారి వెనక వారి కుటుంబం ఉందని అలోచించి వాహనాలు నడిపే ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమలో ఆళ్లగడ్డ పట్టణ సిఐ యుగంధర్, పట్టణ ఎస్ఐ జయప్ప, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.